క్లుప్తంగా

పాలమూరు అభివృద్ధికి విశేషకృషి

స్టేషన్ మహబూబ్‌నగర్: పాలమూరు అభివృద్ధికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విశేష కృషి చేస్తున్నారని రెడ్డి ఆత్మీయ సమ్మేళనం కమిటీ కన్వీనర్ మల్లు నర్సింహారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో రెడ్డి బంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించనున్నట్లు వివరించారు. టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు కట్టా రవికిషన్‌రెడ్డి, అనంతరెడ్డి, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుదీప్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, రఘురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో భజనబృందం

నవాబుపేట: యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నిర్వహించే రోజువారి భజన కార్యక్రమాల్లో శనివారం పోమాల్ లక్ష్మీచెన్నకేశవ భజనమండలి సభ్యులు పాల్గొన్నారు. కీర్తనలు ఆలపించారు. యాదయ్య, శ్రీశైలం, చంద్రయ్య, రమేష్, రాము, వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

సదస్సుకు తరలిరండి

రాజాపూర్: బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో ఆదివారం జడ్చర్ల మండలం మాచారం వద్ద నిర్వహిస్తున్న యువజన విభాగ సదస్సుకు తరలి వచ్చి విజయవంతం చేయాలని మండల యువత అధ్యక్షుడు బంగారి వెంకట్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.

మిడ్జిల్: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 11న జడ్చర్లలో నిర్వహించ తలపెట్టిన సదస్సును విజయవంతం చేయాలని మండల బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ పవార్ శనివారం కోరారు. మర్లబావితండా, పెద్దగుంట్ల తండాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు పాండుయాదవ్, నాయకులు పాల్గొన్నారు.

తారకకు ఆర్థికసాయం

అడ్డాకుల: బలీదుపల్లికి చెందిన తారక యాదవ్ ఇటీవల ఎస్‌ఐ ఉద్యోగానికి ఎంపికై ఆదివారం శిక్షణకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఖర్చుల నిమిత్తం జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి రూ.15వేలను ఆమెకు ఆర్థికసాయంగా పంపించారు. స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు శనివారం వాటిని అందజేశారు. శిక్షణ పూర్తయ్యే వరకు ఖర్చులను భరించడానికి ముందుకు వచ్చిన జెడ్పీటీసీకి తారకతో పాటు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీధర్‌యాదవ్, రాజవర్ధన్‌రెడ్డి, నర్సింహ్మా, గురు భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాములు, జయమ్మ ఉన్నారు.

ముందస్తు అరెస్టులు సరికావు

భూత్పూర్: పోలీసులను అడ్డుగా పెట్టుకొని ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం సరికాదని టీపీసీసీ మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి.సాధిక్ అన్నారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు మేరకు శనివారం ప్రాజెక్టుల సందర్శనకు వెళ్లే కాంగ్రెస్ నాయకులను ముందుగా అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాజు, హర్యానాయక్ ఉన్నారు.

అడ్డాకుల: పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు వద్దకు కాంగ్రెస్ నాయకులు వెళ్లకుండా శనివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వారిలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షఫిఅహ్మద్, మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, శరత్‌కుమార్ రెడ్డి, పరుష రాములు, మోహన్, హన్మంతు, వెంకటయ్య, ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

మిడ్జిల్: మండల పరిధిలో అరెస్టయిన వారిలో ఎంపీటీసీ గౌస్, సర్పంచ్ జంగయ్య, నాయకులు శంకర్, ఉస్మాన్, పర్వతాలు, ఆదాం, వెంకట్‌రెడ్డి, రాంగౌడ్, శివ, తదితరులు ఉన్నారు.

విశాలభావం పెంచేందుకు బాలోత్సవ్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: చిన్నారుల్లో ఒత్తిడి తగ్గించి, విశాల భావాన్ని పెంపొందించేందుకు బాలోత్సవ్ నిర్వహిస్తున్నట్లు పిల్లల మర్రి బాలోత్సవ్ అధ్యక్షుడు బెక్కం జనార్దన్ పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 14, 15, 16 తేదీల్లో ఉత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యదర్శి డాక్టర్ ప్రతిభ, వీరాంజనేయులు, రాజేంద్రకుమార్, రామ్మోహన్, ప్రమోద్‌కుమార్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆనవాళ్లే మిగిలాయి



అడ్డాకుల: బలీదుపల్లి శివారులో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనం రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేశారు. కానీ ఇక్కడ మూడేళ్ల క్రితం పెట్టిన మొక్కలు ఎండిపోగా వాటికి సంబంధించిన ఆనవాళ్లు మాత్రమే కనిపిస్తున్నాయి. ఒక్క మొక్క కూడా పెరగలేదు. వనం ఏర్పాటు చేసిన చోట చౌడు నేల ఉండడంతో మొక్కలు పెరగడం లేదని తెలుస్తోంది. కాగా మొక్కల పెంపకానికి నేల అనువైందా..కాదా అన్నది చూడకుండానే రూ.లక్షలు వృథా చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇన్‌చార్జ్ ఏపీఓ రమేష్ చౌడు నేల ఉండడంతో మొక్కలు పెరగడం లేదన్నారు. ఎర్రమట్టి, ఒండ్రుమట్టి వేసి మొక్కలు నాటినా ఫలితం లభించలేదని వివరించారు.

అంతటా దుర్గంధభరితమే!

- ఎర్రకుంట నిండా మురుగు, గుర్రపుడెక్క
- గల్లీల్లో పాత డ్రెయినేజీలే దిక్కు
- మురికివాడలను తలపిస్తున్న వైనం



ఎర్రకుంటలో నిండిపోయిన గుర్రపుడెక్క, మురుగు



కుమ్మరివాడి నుంచి రైల్వేగేట్ వరకు ఎక్కడికక్కడ దెబ్బతిన్న రోడ్డు

వార్డు నం.28లో జనాభా: 5,968

ప్రధాన వీధులు: బండ్లగేరి, కుమ్మరివాడి (కొంత భాగం), కిసాన్‌నగర్, కురిహినిశెట్టి కాలనీ, ఎర్రకుంట ప్రాంతం.

'వార్డు వాచ్'

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 28వ వార్డులో సమస్యలు తిష్ట వేశాయి. ఇక్కడి కాలనీలన్నీ మురికివాడలను తలపిస్తున్నాయి. కిసాన్‌నగర్‌లోని అన్ని గల్లీలలో సీసీరోడ్లు ఉన్నా డ్రెయినేజీలు పాతవి కావడంతో దుర్గంధం వెదజల్లుతోంది. మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అయ్యే తాగునీటిలో ఒండ్రు కలిసి వస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోచమ్మ ఆలయం కమాన్ ఎదురు గల్లీ గుండా పెద్ద నాలా నిండి రోడ్డు పైకి వర్షపు నీరు వస్తుందని పేర్కొంటున్నారు. ఇక బండ్లగేరిని ఆనుకుని ఎర్రకుంట ఉంది. వీరన్నపేటతో పాటు చుట్టుపక్కల కాలనీల మురుగు మొత్తం దీనిలోకి వస్తోంది. అలాగే సగానికిపైనా గుర్రపుడెక్కతో నిండిపోయింది. సుమారు 40 ఏళ్లుగా పూడిక తీయక పోవడంతో వర్షం వస్తే చాలు నిండి పొంగి పొర్లుతుంది. సమీపంలోనే సుమారు 50 ఇళ్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించుకోవడంతో వరద వచ్చినప్పుడు ఆందోళనకు గురవుతున్నారు. బండ్లగేరిలో 90 శాతం పాత ఇళ్లతో పాటు ఇరుకు రోడ్లు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికీ కొందరు ఇంటి యజమానులు సెప్టిక్ ట్యాంకు ఏర్పాటు చేసుకోలేదు. కురిహినిశెట్టి కాలనీలో సుమారు 500 ఇళ్లు ఉంటాయి. సీసీ, బీటీ రోడ్లన్నీ ఎక్కడికక్కడ దెబ్బతిన్నాయి. మూడేళ్ల క్రితం మిషన్‌భగీరథ పథకం పైపులైన్ కోసం అడ్డంగా తవ్వి ఆ తర్వాత సరిగా గుంతలు పూడ్చలేక పోయారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓపెన్ నాలాలన్నీ కంపుకొడుతున్నాయి. ఈ కాలనీ చివరలో రైల్వే ట్రాక్ పక్క నుంచి ఉన్న సీసీరోడ్డు ఎక్కడికక్కడ నెర్రలిచ్చింది. దాదాపు ఏడేళ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డు కొన్ని నెలలకే ఇలా తయారైంది. నాసిరకంగా నిర్మించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. కుమ్మరివాడిలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి రైల్వే ట్రాక్ వరకు ఉన్న బీటీ రోడ్డు పలుచోట్ల ధ్వంసమైంది.

అన్నీ సమస్యలే..



మా వీధిలోనున్న రెండు పవర్ బోర్లలో ఒకటి పని చేయడం లేదు. భారీవర్షం కురిస్తే పెద్ద నాలా నిండి రోడ్డుపైకి వరద, మురుగు చేరుతుంది. మిషన్ భగీరథ నీటిలో ఒండ్రు కలిసి వస్తోంది. డ్రెయినేజీలు శుభ్రం చేయడానికి పారిశుద్ధ్య సిబ్బంది సరిగా రావడంలేదు. కుక్కల బెడద తీవ్రంగా ఉంది. వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. సమస్యలు పరిష్కరించాలి

– బజార్ వెంకట్రాములు, కిసాన్‌నగర్

డ్రెయినేజీలు నిర్మించాలి



మా కాలనీలో అన్నీ పాత డ్రెయినేజీలే ఉన్నాయి. తరచూ చెత్తాచెదారంతో నిండి పోతున్నాయి. చాలా చోట్ల సీసీ రోడ్లు దెబ్బతిన్నాయి. కొత్త డ్రెయినేజీలు, సీసీ రోడ్లు నిర్మిస్తే బాగుంటుంది. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కోట మైసమ్మ ఆలయం సమీపంలో మిషన్ భగీరథ పైపులైన్‌కు ఏర్పడ్డ లీకేజీని సైతం ఇటీవల 'సాక్షి'లో కథనం వచ్చాకనే బాగు చేశారు.

– మంత బుచ్చన్న, కురిహినిశెట్టి కాలనీ

రూ.20 లక్షలతో పనులు



ఈ మూడున్నరేళ్లలో సుమారు రూ.20 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టాం. ఇటీవల రూ.కోటి మంజూరయ్యాయి. ఈ నిధులతో పాత దవాఖానా నుంచి ఎర్రకుంట వరకు, కుమ్మరివాడిలోని ఆంజనేయ స్వామి ఆలయం నుంచి రైల్వేగేటు వరకు, కురిహినిశెట్టి కాలనీలో శిశు మందిర్ నుంచి ఎర్రకుంట వరకు సీసీరోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తాం. వీలైనంత వరకు ఎర్రకుంటలో పూడికతీత చేపట్టి గుర్రపుడెక్కను తొలగిస్తాం.

– ఎస్.పద్మ, 28వ వార్డు కౌన్సిలర్

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

జడ్చర్ల టౌన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈనెల 18నుంచి నిర్వహించే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని శనివారం పట్టణంలోని లయన్స్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రజకసంఘం జాతీయ నాయకుడు నడిమింటి శ్రీను, ఫకీర్, హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జహంగీర్, సీపీఐ జిల్లా నాయకులు జగన్, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ జంగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజుమాదిగ తదితరులు మాట్లాడారు. తప్పనిసరిగా వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింపజేయాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. ఇచ్చిన మాటను ఇప్పటికైనా నిలబెట్టుకోవాలని అన్నారు. నాయకులు దగ్గుల బాల్‌రాజ్, కొంగళినాగరాజు, కృష్ణయాదవ్, కరాటే శ్రీను, లోకేష్‌నాయక్‌లు పాల్గొన్నారు.

నిండు మనసుతో దేవుడిని ప్రార్థించాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: నిండు మనసుతో దేవుడిని ప్రార్థిస్తే ఆయన మనస్థితిగతుల్ని మారుస్తాడని అంతర్జాతీయ ముఖ్య ప్రసంగీకులు డాక్టర్ కేవీ.పాల్ అన్నారు. రెమా వర్షిప్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఉపవాస ప్రార్థనల్లో భాగంగా చివరిరోజు శనివారం జరిగిన సభలో కేవీపాల్ ఇంగ్లీష్‌లో ప్రసంగించగా పాస్టర్ బీఎస్.పరంజ్యోతి తెలుగులో తర్జుమా చేశారు. కేవీపాల్ మాట్లాడుతూ దేవుని వ్యాఖ్యాన్ని ధ్యానిస్తూ ప్రార్థించినట్లయితే జీవితంలో ఎన్నో నూతన మార్పులు కలుగుతాయన్నారు. అదేవిధంగా మణిపూర్ జరుగుతున్న సంఘటనలు వెంటనే అదుపులోకి రావాలని కోరుతూ ఉమెన్స్ మినిస్ట్రీస్ నిర్వాహకురాలు డాక్టర్ థెరిస్సా పాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్లు సుందర్‌పాల్, యేసుపాదం, విలియం, నాగరాజు, ఐజాక్, వేదాంతి తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న డాక్టర్ కేవీపాల్

ఘనంగా శ్రావణ ఉత్సవాలు



మహమ్మదాబాద్: శ్రావణమాస చివరి శనివారాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. నైవేద్యం సమర్పించి ఉపవాసదీక్షలను విరమించారు.

బదిలీలు, పదోన్నతులు సజావుగా చేపట్టాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సజావుగా జరిగేలా చూడాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. తప్పులు దొర్లకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు కిష్టయ్య, ఉమాదేవి, నర్సిములు, బాస్కర్, వేణుగోపాల్, శ్రీనివాసులు, మణ్యం, రాములు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలు ఉద్యమించాలి

చిన్నచింతకుంట: వడ్డెరలు ఎస్టీసాధనకు ఉద్యమించాలని సంఘం, చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంచేపు దేవరాజు పిలుపునిచ్చారు. శనివారం అమ్మాపురంలో సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని అన్నారు. ఈ నెల 11న వనపర్తి జిల్లాకేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తామన్నారు. నాయకులు స్వామి, గోపాల్, కృష్ణయ్య, శేఖర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: తెలంగాణ జూనియర్ లెక్చరర్స్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాజు, అధ్యక్షుడిగా కొత్తకాపు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కరెంజిరావు, కోశాధికారిగా సతీష్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గురునాథ్‌రెడ్డి, చరణ్ ఎన్నికయ్యారు.

జమిస్తాపూర్‌లో శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు

మహబూబ్‌నగర్ రూరల్: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని జమిస్తాపూర్‌లో శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు నిర్వహించారు. సర్పంచ్ రామచంద్రయ్య, ఉప సర్పంచ్ మొగులయ్యగౌడ్, నాగ్యానాయక్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ తరగతులు

నవాబుపేట: నిరుద్యోగ యువతకు ఏకల్ గ్రామోత్థాన్‌లో భాగంగా ఆన్‌లైన్ కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు పాలమూర్ బాగ్ ప్రముఖ్ పోలకంపల్లి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో మొదటి బ్యాచ్‌కు సంబంధించి 45 మంది విద్యార్థులకు ఆన్‌లైన్‌లో క్లాసులు ప్రారంభించామని వివరించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఆర్‌ఆర్‌ఆర్'కు పాత దుస్తులు అందజేత

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 18వ వార్డు పరిధిలోని న్యూప్రేమ్‌నగర్‌లో రెడ్యూస్–రీయూజ్–రీసైకిల్ (ఆర్‌ఆర్‌ఆర్) పై శనివారం ప్రజలకు మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం ఈ బృందానికి దాతలు నాలుగు పాత చీరలు, ఐదు నోట్‌బుక్స్ అందజేశారు. సూపర్‌వైజర్లు మహేందర్, ఉమ, ఆర్పీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట



రాజాపూర్: మత్స్యకారుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజాపూర్ ఎంపీపీ సుశీల పేర్కొన్నారు.శనివారం తిర్మలాపూర్ శివారులోని గోధుమకుంట, అంసాని చెరువులో చేపపిల్లలను వదిలారు. కులవృత్తుల ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ అన్నారు. సర్పంచ్ మహేశ్వరీ, మాజీ సర్పంచ్ రామకృష్ణగౌడ్, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, నాయకులు పాల్గొన్నారు.

కాళోజీకి ఘననివాళి



జడ్చర్ల టౌన్: పట్టణంలోని అనురాగిణి అరక్షిత నిలయంలో సంస్కారభారతి ఆధ్వర్యంలో కాళోజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సంస్కార భారతి సభ్యుడు రాధాకృష్ణ పాల్గొన్నారు.

నవాబుపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన జయంతి వేడుకల్లో జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గండీడ్: ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన కాళోజీ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడారు. ఆయన సేవలను కొనియాడారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ ఈశ్వరయ్య, పీఏసీఎస్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జల్దిబిందె ఉత్సవం

కోయిల్‌కొండ: మండల కేంద్రంలో శ్రావణమాసపు చివరి శనివారం కావడంతో జల్దిబిందె ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పల్లకీసేవ చేపట్టారు. ఆదిఆంజనేయస్వామికి అభిషేకం చేశారు. ప్రత్యేకపూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. పూజారులు రాఘవేందర్‌రావు, రఘురామాచారి, గురురాజ తదితరులు పాల్గొన్నారు.



జల్దిబిందెను తీసుకెళ్తున్న భక్తులు

రూ.1.14 లక్షల వంట సామగ్రి వితరణ

కోయిల్‌కొండ: మండలంలోని కస్తూర్బాగాంధీ గురుకుల ఆశ్రమపాఠశాలకు రూ.1.14 లక్షల వంట సామగ్రిని వింజామూర్ మాజీ సర్పంచ్ కుమ్మరిరాములు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రిన్సిపాల్ మంజూల, ఉపసర్పంచ్ భీమయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సామగ్రి అందజేస్తున్న కుమ్మరి రాములు

మైనార్టీలకు ప్రభుత్వం పెద్దపీట

స్టేషన్ మహబూబ్‌నగర్: మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి రోడ్డులో రూ.8లక్షల వ్యయంతో నిర్మించిన ముస్లిం శ్మశాన వాటిక (ఖబ్రస్తాన్) ప్రహరీని శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆరు మైనార్టీ గురుకులాలు, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఖబ్రస్తాన్‌కు బాట ఏర్పాటు చేసేందుకు అవసరమైన భూసేకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ కేసీ. నర్సిములు, మార్కెట్ చైర్మన్ రహెమాన్, అన్వర్ పాష, షబ్బీర్, పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మోతీనగర్‌లోని పీర్‌షా సాహెబ్ దర్గా గంధోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఖాజీ గౌస్‌మొహిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఘనంగా చెన్నకేశవస్వామి జాతర



స్వామివారి పాదుకలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

గండీడ్: వరాహగిరి గట్టు చెన్నకేశవస్వామి జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గండీడ్, కొంరెడ్డిపల్లి, రంగారెడ్డిపల్లి, వెన్నాచేడ్, సల్కర్‌పేట్ తదితర గ్రామాలప్రజలు అధిక సంఖ్యంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. మెట్ల దారిలో నడుచుకుంటూ వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: కొమిరెడ్డిపల్లి చెన్నకేశవస్వామి ఒకరోజు జాతరను శనివారం వైభవంగా నిర్వహించారు. చివరి శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని ఆలయం వద్ద తెల్లవారుజామున రథోత్సవం, సాయంత్రం జాతర, శకటోత్సవం చేపట్టారు. స్వామివారి పాదుకలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ సంతోషి, మాజీ ఎంపీపీలు కమలమ్మ, బగ్గి కృష్ణయ్య, ఆలయ చైర్మన్ లింగారెడ్డి, ధర్మకర్తలు కళాధరచారి, మాధవచారి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన రాకపోకలు

అడ్డాకుల: మండలంలోని వర్నె వద్ద వాగులో ఎట్టకేలకు రాకపోకలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈనెల 4న వరద ఉధృతి పెరగడంతో వాగులో ఉన్న మట్టిదారి కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. వర్నె, ముత్యాలంపల్లి గ్రామస్తులు వాగు దాటడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నీటి ప్రవాహం తగ్గడంతో శనివారం బ్రిడ్జి కాంట్రాక్టర్ ట్రాక్టర్ల ద్వారా మట్టిని వేయించి దారిని పునరుద్ధరించారు. ప్రస్తుతం ఎగువ నుంచి వస్తున్న వరద నీళ్లు పైపుల ద్వారా దిగువకు వెళ్తున్నాయి. ఇదిలా ఉండగా వాగులో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని రెండు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

భూత్పూర్ : బీజేపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.సుదర్శన్‌రెడ్డి శనివారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవరకద్ర నియోజక వర్గం నుంచి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గని నర్సింహులు, రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గండీడ్: పరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ తరపున అవకాశం కోసం లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప శనివారం దరఖాస్తు చేసుకున్నారు. వెన్నాచేడ్‌కు చెందిన ఆయన ఎక్సైజ్ డిపార్టుమెంట్‌లో కెమికల్ ఎగ్జామినర్‌గా డీఎస్పీ హోదాలో పనిచేసి స్వచ్ఛంద పదవీ విరమణ పొందారు. పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తానని పేర్కొన్నారు.

చిన్నచింతకుంట: మండల కేంద్రానికి చెందిన బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నంబిరాజు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు దశరథ్, నాయకులు ఉన్నారు.

మిడ్జిల్: జడ్చర్ల అసెంబ్లీ బీజేపీ టికెట్ కోసం మిడ్జిల్‌కు చెందిన భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు.

దేవరకద్ర రూరల్: నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం బీజేపీ నాయకులు బాలన్న, ఎగ్గని నర్సింహులు హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకున్నారు.



హైదరాబాద్‌లో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వి. సుదర్శన్ రెడ్డి

కార్మికులను పర్మినెంట్ చేయాలని వినతి

జడ్చర్ల టౌన్: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భాగంగా శనివారం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ లక్ష్మికి కార్మికుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ దశలవారీగా ఉద్యమం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 30 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు యూనియన్ ఉపాధ్యక్షుడు గిద్ద శంకర్ వివరించారు. నాయకులు వెంకటేష్, యాదమ్మ, విజయ్‌కుమార్, కృష్ణ, శ్రీను, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న కార్మికులు

అంగన్‌వాడీలకు న్యాయం చేయాలి



జడ్చర్ల: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య డిమాండ్ చేశారు. ఈనెల 11 నుంచి చేపట్టనున్న సమ్మె వాల్‌పోస్టర్లను శనివారం జడ్చర్లలో విడుదల చేసి మాట్లాడారు. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఎన్ని బెదిరింపులకు పాల్పడినా ఈ నెల 11 నుంచి సమ్మె నిర్వహించి తీరుతామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా ప్రధానకార్యదర్శి నల్లవెల్లికురుమూర్తి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సమావేశంలో మాట్లాడారు. సరోజ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.